COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 28 సెప్టెంబర్, 2022.

# రైల్వే జోన్‌పై కేంద్ర ప్రభుత్వ కుట్ర వైఖరికి సిపిఐ(యం) నిరసన

విశాఖ రైల్వే జోన్‌పై గత కేంద్ర కేబినెట్ ఆమోదించి పార్లమెంటులో చట్టం చేసిన 8 సంవత్సరాల తరువాత మళ్ళీ కేబినెట్‌కు పంపాలనే కేంద్ర ప్రభుత్వ కుట్రపూరిత వైఖరిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ప్రజలు, ప్రజాతంత్రవాదులు, రాష్ట్ర ప్రజానీకం నిరసించాలని విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర కేబినెట్‌లో దీనిపై చర్చించి రైల్వే జోన్ సహా విభజన హామీలపై అత్యవసర అసెంబ్లీని సమావేశపర్చి తీర్మానం చేసి పంపాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మధ్య విభజన సమస్యల పరిష్కారం, చట్టంలో రెండు రాష్ట్రాలకు ఇచ్చిన హామీలు అమలుపై ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వేబోర్డు ఇచ్చిన సమాధానం బాధ్యతారహితంగా ఉంది. కేంద్ర ప్రభుత్వ అనుమతి లేకుండా వారు ఇలాంటి సమాధానం ఇవ్వరు. రైల్వే జోన్‌పై రైల్వే శాఖ నిర్ణయం కేంద్ర కేబినెట్‌కు పంపాలనే కేంద్ర హోంశాఖ కార్యదర్శి నిర్ణయం, మరొక నాటకానికి తెరతీస్తున్నట్లు ఉంది తప్ప రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేదు.

గత ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించిన చట్టం అమలు చేయకుండా తాత్సారం చేసి 8 ఏళ్ళు గడిచిన తరువాత లాభదాయకం కాదనే పేరుతో రైల్వే జోన్ తిరస్కరించడం రాష్ట్ర ప్రజలను మోసగించడమే. చట్టంతో అవసరం లేకుండా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసం ఎన్నో రైల్వే జోన్‌లను ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, విభజన చట్టంలో స్పష్టంగా పేర్కొన్నా ఎందుకు అమలు చేయడంలేదో కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది. రైల్వే జోన్ వచ్చిందంటూ రాష్ట్ర బిజెపి నాయకులు చేసిన మోసపూరిత ప్రకటనల బండారం బట్టబయలైంది. రాష్ట్ర ప్రజలకు వారు క్షమాపణలు చెప్పాలి.

వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి 20 వేల కోట్లు గ్రాంట్‌గా ఇవ్వాలనే విషయం మరియు పునర్వ్యవస్థీకరణ బిల్లులో పేర్కొన్న అనేక అంశాలు తెలంగాణా అధికారులు వ్యతిరేకించారని, కోర్టులో పెండింగ్‌లో ఉందనే పేరుతో వాయిదా వేసిన కేంద్ర ప్రభుత్వ వివక్షతాపూరిత వైఖరిని గర్హిస్తున్నాం.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారుల స్థాయిలో చర్చలతో సరిపెట్టకుండా అన్ని రాజకీయపక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ(యం) కోరుతున్నది. అన్ని రాజకీయ పార్టీ, ప్రజాసంఘాలు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తున్నది.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి